## క్లుప్తంగా

### చేపపిల్లలు విడుదల



చేపపిల్లలను వదులుతున్న అధికారులు

భైంసాటౌన్: భైంసాలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టులో శుక్రవారం మత్స్యశాఖ అధికారులు చేపపిల్లలను వదిలారు. స్థానిక మత్స్యకార సంఘ సభ్యుల సమక్షంలో లక్ష చేపపిల్లలు నీటిలో వదిలారు. లక్ష్యం 27లక్షలు కాగా.. త్వరలోనే మిగతా వాటిని వదులుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో సుమలత, డీసీఎస్‌సీ శికళ తదితరులు ఉన్నారు.

### ఫోన్ చేస్తే ఓటీపీలు చెప్పొద్దు

కుంటాల: అపరిచితులు ఫోన్ చేస్తే ఓటీపీ, బ్యాంకు వివరాలు చెప్పొద్దని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెంచికల్‌పాడ్‌లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మహిళలను టార్గెట్ చేసి డబ్బు, బంగారం దోచుకెళ్తున్న సంఘటనల ను వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భోజాబాయి, ఉప సర్పంచ్ కిష్టయ్య, ఏఎస్సై దేవరావు, ఎస్ఎంసీ చైర్మన్ బాబారావు, హెచ్ఎం ఎల్లన్న పాల్గొన్నారు.

### విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బ్యాగులు అందిస్తున్న ఎస్సై హన్మాండ్లు

కుంటాల: ప్రభుత్వ పాఠశాలలకు దాతలు చేయూత నివ్వడం అభినందనీయమని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కదారి నరేశ్ తన పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని పెంచికల్ పాడ్ పాఠశాలలో 82 మంది విద్యార్థులకు రూ.28వేల విలువైన బ్యాగులు, నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భోజాబాయి, ఉపసర్పంచ్ కిష్టయ్య, ఎస్ఎంసీ చైర్మన్ బాబారావు, హెచ్ఎం ఎల్లన్న, ఏఎస్సై దేవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తీజ్ ఉత్సవాలు

సారంగపూర్: మండలంలోని కౌట్ల(బి) శాంతినగర్ కాలనీలో శుక్రవారం తీజ్ ఉత్సవాలను బంజారా సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మొలకలతో కూడిన గోధుమ బుట్టలను బంజారా యువతులు శోభాయాత్రగా తీసుకెళ్లి సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నాయకులు సీతారాం నాయక్, చౌహాన్ భీంరావు, పూజారి దేవిదాస్, జాదవ్ తేజు, కారోబార్ గంగాధర్, జాదవ్ గంగాధర్, సక్కారాం తదితరులు ఉన్నారు.

### మట్టి ప్రతిమలు పంపిణీ



ప్రతిమలను అందిస్తున్న ఎంపీపీ పద్మ

లక్ష్మణచాంద: మట్టితో చేసిన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారానే పర్యావరణానికి మేలు కలుగుతుందని ఎంపీపీ అడ్వాల పద్మ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు మండల సమాఖ్య కార్యాలయంలో పలువురు మహిళలకు వినాయక ప్రతిమలను ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో వాణిశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై దాడి

నర్సాపూర్(జి): మండలంలోని కుస్లీ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.1150 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీందర్ పేర్కొన్నారు.

### క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

ఖానాపూర్: ఇంజినీర్స్ డేను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలువురు అధికారులను ఘనంగా సన్మానించారు. ఆర్అండ్‌బీ అధికారులు కమలాకర్, లవకుమార్, విజయలక్ష్మిలను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. వెంకటస్వామి, శ్రీనివాస్‌రావు, సంజీవ్‌రావు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రావు, సనీత్ తదితరులు ఉన్నారు.

### ఏర్పాట్లు పరిశీలన

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో కర్ర వినాయకుడి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం కమిటీ సభ్యులు పరిశీలించారు. కర్రవినాయకుడి ప్రతిష్టాపనకు ఈ ఏడాది 60 ఏళ్లు అవుతుండటంతో వేడుకలను వైభవంగా జరిపించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నా రు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నా గనాథ్, సభ్యులు మురళి, విశ్వనాథ్, నర్సయ్య, సాయి, ప్రసాద్, గంగాధర్, లక్ష్మణ్, గోవింద్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిలో ఉత్తమం

- స్వచ్ఛత, పచ్చదనం, అభివృద్ధిలో ఆదర్శం నచ్చన్‌ఎల్లాపూర్
- రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపిక



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ గంగన్న



గ్రామంలో ఏర్పాటు చేసిన గోబర్‌గ్యాస్ ప్లాంట్ పరిశీలిస్తున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి (ఫైల్)

కడెం: స్వచ్ఛత.. పచ్చదనం, అభివృద్ధిలో ప్రతిభ కనబర్చి మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీగా నిలిచింది. గ్రామ పంచాయతీ కార్యాలయం, ఇంకుడు గుంతల నిర్మాణం ఇంటింటికీ మరుగుదొడ్డి, పరిసరాల పరిశుభ్రత, ఇలా అన్నిరంగాల్లో అభివృద్ధితోపాటు ఆదర్శంగా నిలిచింది. దీంతో రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారానికి ఎంపికైంది. సర్పంచ్ బొడ్డు గంగన్న, పంచాయతీ కార్యదర్శి రమాదేవి గురువారం హైదరాబాద్‌లోని టీ ఎస్ఆర్డీలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్–2023 అవార్డు అందుకున్నారు.

**అన్నింటా ఆదర్శమే..**

స్వచ్ఛత, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో నచ్చన్‌ఎల్లాపూర్ ఆదర్శంగా నిలిస్తోంది. గ్రామంలో 256 ఇళ్లు ఉండగా జనాభా 955. ఇంటింటా ఇంకుడుగుంత.. వీధుల్లో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారు. హరితహారంలో నాటిన మొక్కలు వంద శాతం బతికేలా పంచాయతీవారు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు.

**మొట్టమొదటి గోబర్‌గ్యాస్ ప్లాంట్**

రాష్ట్రంలోనే గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మొదటి గోబర్ గ్యాస్ ప్లాంట్‌ను నచ్చన్‌ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల వద్ద ఏర్పాటు చేశారు. ఈ ప్లాంటు నుంచి వచ్చే గ్యాస్‌తోనే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్నారు. దీని ఆధారంగానే జిల్లాలోని పలు పంచాయతీల్లో గోబర్ గ్యాప్ ప్లాంట్ల నిర్మాణం జరుగుతోంది.

**సర్పంచ్‌కు సన్మానం..**

కడెం: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్–2023 అవార్డుకు నచ్చన్‌ఎల్లాపూర్ ఎంపికైన విషయం తెలిసిందే. శుక్రవారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో ఆ గ్రామ సర్పంచ్ బొడ్డు గంగన్నను మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో దివ్యాంగులు రామన్న, నరేశ్, శేఖర్, గణేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**సంతోషంగా ఉంది**



స్వచ్ఛ స్వర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు రావడం సంతోషంగా ఉంది. ఈ అవార్డు రావడం వెనుక పాలకవర్గ సభ్యులు, అధికారులు, గ్రామస్తుల సహకారం ఉంది. గ్రామాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా.

– బొడ్డు గంగన్న, సర్పంచ్, నచ్చన్‌ఎల్లాపూర్

# విధులు నిర్వర్తించకుంటే కఠిన చర్యలు

- లోకేశ్వరం మండల ప్రజావేదికలో డీఆర్డీవో విజయలక్ష్మి
- కూలీల నుంచి రూ.33,135 రికవరీ చేయాలని సిబ్బందికి ఆదేశం



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఆర్డీవో

లోకేశ్వరం: ఉపాధిహామీ పనుల విషయంలో సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్డీవో విజయలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 13వ విడత ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మండలంలో జూలై 2021 నుంచి మార్చి 2023 వరకు రూ.7 కోట్ల 67లక్షల28వేల175తో నిర్వహించిన ఉపాధి పనులపై ఇటీవల గ్రామాల్లో 14 రోజుల పాటు సామాజిక తనిఖీలు చేశారు. తనిఖీల్లో కొన్ని పంచాయతీల్లో పనులకు వెళ్లకున్నా.. మాస్టర్ రోల్‌లో కూలీలతో సంతకాలు చేయించి డబ్బులు చెల్లించారని ఆరోపణలు వచ్చాయి. ఈసందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ కూలీలకు అధికంగా చెల్లించిన రూ.33,135 వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించినందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశాలకు ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తప్పక వెళ్లాలని సూచించారు. ఎంబీల్లో తప్పుల్లేకుండా వివరాలు నమోదు చేయలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాయమొల్ల లలిత, ఎస్టీఎం దత్తు, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, ఏపీఎం అశోక్, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, కుంటాల ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎస్సార్పీ తిరుపతి, ఏపీవీవో లక్ష్మయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ బాబు, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకార్‌రావు, సర్పంచ్‌లు భుజంగ్‌రావు, నర్సయ్య, వెంకట్‌రావు,ముత్తగౌడ్, శైలజ, నాయకులు భోజన్న, శ్యాంసుందర్, శ్రీధర్, గడ్డం సుదర్శన్‌రెడ్డి తదితరులున్నారు.

# నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెంబి: నిల్వనీటితోనే రోగాల ముప్పు పొంచి ఉందని.. పరిసరాల్లో నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కోసగుట్ట, కిష్టునాయక్‌తండా గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా శుభ్రతతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని బీఎల్‌వోలకు ఆధార్, ఫొటో ఇస్తే వారు దరఖాస్తు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

**పరిసరాల పరిశుభ్రత పాటించాలి**



కోసగుట్టలో నీటిని పారబోయిస్తున్న ఎంపీవో

ఖానాపూర్: పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. శుక్రవారం డ్రై డే పురస్కరించుకుని పట్టణంలోని సుభాష్‌నగర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు.



ఖానాపూర్‌లో నిల్వనీటిని పారబోస్తున్న సిబ్బంది

ఇంటి పరిసరాల్లో ఖాళీ డబ్బాలు, పాత కుండీల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు పాటించాలని కో రారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. షబ్బీర్‌పాషా తదితరులు ఉన్నారు.

# మట్టి ఎడ్ల ప్రతిమల నిమజ్జనం



కొత్తమద్దిపడగలో నిమజ్జనానికి వెళ్తున్న రైతులు



కుంటాల: దౌనెల్లిలో నిమజ్జనం చేస్తున్న సభ్యులు

కడెం: మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామంలో పొలాల అమావాస్య వేడుకల్లో భాగంగా శుక్రవారం నేతకానిలు మట్టితో చేసిన ఎడ్ల ప్రతిమలకు పూజలు చేశారు. అనంతరం ప్రతిమలను ఊరేగింపుగా తీసుకువెళ్లి కాలువలో నిమజ్జనం చేశారు. మట్టి ప్రతిమలను తయారు చేసిన నేతకాని కులస్తులను ఆ సంఘం జిల్లా నాయకుడు జడ కృష్ణయ్య సన్మానించారు. ఇందులో నేతకాని సంఘం నాయకులు దుర్గె వెంకటేశ్‌నేత, శ్రీనివాస్, వెంకటేశ్, రాజం, గంగాధర్, మల్లయ్య, గంగన్న, భీమన్న, రాజేందర్, దినేశ్, బానయ్య తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని దౌనెల్లి గ్రామంలో పొలాల అమావాస్యను నేతకాని కులస్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం మట్టితో తయారు చేసిన ఎడ్ల ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక వాగులో నిమజ్జనం చేశారు.

కుభీర్: మండలంలో దార్‌కుభీర్, కుభీర్ తదితర గ్రామాలలో పొలాల అమావాస్య నిర్వహించారు. రైతులు, పలువురు యువకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**పొదుపు అలవాటు చేసుకోవాలి**

కుంటాల: ఖాతాదారులు పొదుపు అలవాటు చేసుకోవాలని టీజీబీ అసిస్టెంట్ మేనేజర్ నాగేంద్రరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని విఠాపూర్‌లో కల్లూర్ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ లక్ష్మిరమేశ్, మేనేజర్ శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

**పోస్టల్ సేవలపై అవగాహన**

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పోస్టల్ సేవలపై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. పోస్టాఫీసులో లభించే సుకన్య సమృద్ధి యోజన, బీమా, పొదుపు పథకాలను వివరించారు. ఐపీఓ షఫీవుద్దీన్, సర్పంచ్ ముత్యంరెడ్డి, బీపీఎం మాధవకృష్ణ, రిలయన్స్ ఫౌండేషన్ డీపీవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రారంభోత్సవానికి తరలిన నాయకులు**

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలో వైద్యకళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని పలువురు నాయకులు తరలివెళ్లారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీటీసీ గణేశ్, కేశం రమేశ్, సయ్యద్, రాజేంద్రప్రసాద్, సురేశ్‌పాల్గొన్నారు.

ఖానాపూర్: మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో వివిధ మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లారు. జాన్సన్ క్యాంపు కార్యాలయం నుంచి వాహనాల్లో తరలివెళ్లారు.

**పెంబిలో వైద్య శిబిరం**

పెంబి: మండల కేంద్రంలో శుక్రవారం హర్ష మల్టీస్పెషాలిటీ హస్పిటల్ నిర్మల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని 450 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. పెంబి సర్పంచ్ పూర్ణచందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీపీ కవిత ఉన్నారు.

## ఈరోజు

**విద్యుత్ సరఫరా బంద్**

ఖానాపూర్: 33కేవీ లైన్ మరమ్మతుల కారణంగా సుర్జాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఉంటుందని సబ్ ఇంజినీర్ వెంకటేశ్ తెలిపారు. మస్కాపూర్, సుర్జాపూర్, బాదనకుర్తి, మేడంపల్లి గ్రామాల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

**మండల సర్వసభ సమావేశం**

సారంగపూర్: మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ సరోజ ఓ ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరవాలని కోరారు.

**పల్లకిసేవ**

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దేవరకోట దేవస్థానంలో శనివారం లక్ష్మీ వేంకటేశ్వరస్వామికి పంచామృత అభిషేకం, పల్లకిసేవ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున 5 గంటలకు అలివేలు మంగ సహిత వేంకటేశ్వరస్వామికి పంచామృత అభిషేకం, తొమ్మిది గంటలకు పల్లకిసేవ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు రావాలని కోరారు.

**శాంతి కమిటీ సమావేశం**

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని రైతువేదికలో గణేశుడి మండపాల నిర్వాహకులతో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్సై శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు, యువజన సంఘం సభ్యులు హాజరు కావాలని సూచించారు.

# చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు



మాట్లాడుతున్న సీడీపీవో సరిత

ఖానాపూర్: చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని.. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో సరిత అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని గోసంపల్లె గ్రామంలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆకుకూరలు, పాలు, బెల్లం, నువ్వులను ఆహారంగా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ టేకు గంగారాం, సూపర్‌వైజర్ శ్రీలత, హెచ్ఈ జయలలిత, సీహెచ్‌వో మీరాబాయి తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ హయాంలో భారంగా బతుకులు

- బీజేపీ నాయకులు మహేశ్వర్ రెడ్డి



బీజేపీలో చేరిన వారితో మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకులు భారంగా మారాయని బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్మల్ రూరల్ మండలం కౌట(కె), సోన్ మండలం పాక్‌పట్ల గ్రామానికి చెందిన పలువురు బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కీం ల ముసుగులో భారీ స్కాంలు తప్ప.. ప్రజలకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో రావుల రాంనాథ్, వొడిసెల అర్జున్, గంగారెడ్డి, భూపతిరెడ్డి, జమాల్, ధర్మన్న, అల్లం భాస్కర్, నరేశ్, మార గంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రమేశ్, ఉదయ్, నర్సయ్య, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

**పరామర్శ**

దిలావర్‌పూర్:మండలంలోని సిర్గాపూర్, న్యూలోలం, సిర్గాపూర్‌లో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. జెడ్పీటీసీ సభ్యుడు రమణారెడ్డి, ముత్యంరెడ్డి, పీసరి శైలేశ్వర్, సత్యం చంద్రకాంత్, మల్లేశ్, ధని నర్స య్య, శంకర్‌రెడ్డి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయండి'



కాంగ్రెస్‌లో చేరిన వారితో శ్రీహరిరావు

నిర్మల్‌చైన్‌గేట్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మామడ మండలం పొన్కల్ గ్రామస్తులు, లక్ష్మణచాందకు చెందిన గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



తానూరులో దీక్షకు టీజేఎస్ నాయకుల మద్దతు



సారంగపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

ముధోల్: జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరింది. శుక్రవారం మండల కేంద్రంలో సమ్మెకు టీజేఎస్ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్‌కుమార్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు తులసీరాం, మీనాజ్, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు రేష్మ, రేఖ, సుజాత, సంగీత, దేవేంద్ర, సవిత, కవిత, ప్రమీల, శోభ, లక్ష్మి, కృష్ణవేణి, రమ తదితరులు పాల్గొన్నారు.

తానూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మెకు శుక్రవారం టీజేఎస్ నాయకులు మద్దతు పలికారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. రామ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సోన్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన ఐదోరోజు కొనసాగింది. వర్షం కురుస్తున్నా.. గొడుగుల సాయంతో సమ్మె చేశారు.

సారంగపూర్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో అంగన్‌వాడీ సిబ్బంది శుక్రవారం వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారిని వద్ద భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సంఘం నాయకులు భాగ్యలక్ష్మి, వనజ, స్వరూప, సునీత తదితరులు ఉన్నారు.

### విశ్వకర్మ భగవాన్ జయంతి



బైక్ ర్యాలీలో విశ్వకర్మలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నుంచి సోఫీనగర్ విశ్వకర్మ ఆలయం వరకు బైక్ ర్యాలీతో ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో కుంకుమార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున విశ్వకర్మలు పాల్గొన్నారు.

## అటెన్షన్ ప్లీజ్.. మొరం పోయించండి సారూ



లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ నుంచి భైంసా మండలం బోరిగాం గ్రామానికి రాకపోకలు సాగించేందుకు ప్రభుత్వం సుద్దవాగుపై నిర్మించిన వంతెన వద్ద రోడ్డు ఇరువైపులా ఇటీవలి వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు రోడ్డు వద్ద మొరం పోయించి సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: రఘువంశీ, పీఆర్ ఏఈ, ఫోన్: 95506 07360

**సన్మానం**

ఖానాపూర్: పట్టణంలోని సేవాలాల్ మహరాజ్ ఆలయంలో లంబాడా జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన భుక్యా గోవింద్‌నాయక్‌ను శుక్రవారం సన్మానించారు. లంబాడాల హక్కుల సాధనకు కృషి చేస్తానని గోవింద్ పేర్కొన్నారు. లాలునాయక్, ప్రేమ్, శివ్‌లాల్ ఉన్నారు.